# సంపత్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జనగామ జిల్లాలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో సంపత్‌రెడ్డి పార్థివ దేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.



సంపత్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 2 లక్షలకే 121 చ॥గజాల ప్లాట్, యాదాద్రి దగ్గర @ ఆలేరు. ఫెన్సింగ్, గేట్, సెక్యూరిటీ. Cont: 8008091512.
NT-313035

**లోన్స్**

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-00

**CHANGE OF NAME**

★I, AHMED MOHAMMED, S/o. FAKEER SAHAB, R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to AHMED MIYAN and solemnly declare.
NTW-00

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

**CHANGE OF NAME**

★I, GOUSIYA BEGUM, W/o. AHMED MIYAN, R/o. H.No. 5-2-66/1, Bokkalagadda, Hanamkonda, Warangal Urban, T.S., - 506001, India have Changed my name to GHOUSIA BEGUM and solemnly declare.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565




వెంకటాపూర్ : ధాన్యం రాశులపై పరదాలు కప్పుతున్న రైతులు

# వణికిస్తున్న 'మిగ్‌జాం'

- తుఫాన్‌తో స్తంభించిన జన జీవనం
- వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం
- మారుమూల గ్రామాలకు స్తంభించిన రాకపోకలు

ములుగు, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) : తుఫాన్ కారణంగా ములుగు జిల్లాలో మంగళవారం ఎడతెరిపి లేని వాన కురియడంతో జనజీవనం స్తంభించింది. వరి పంట చేతికి వచ్చే దశలో ఉంది. రేపో మాపో కోతలు మొదలు పెట్టి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలిస్తామని ఆశించిన రైతులకు మిగ్‌జాం తుఫాన్ దుఃఖాన్ని మిగిల్చింది. వరి పంటలతో పాటు పత్తి, మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయి. జిల్లాలో ఆలస్యంగా ప్రారంభమయ్యే వరి కోతలు ఇప్పుడిప్పుడే అక్కడక్కడ మొదలవుతుండగా తుఫాన్ కారణంగా వరి నేలకొరిగింది. అంతేకాకుండా పొలాల్లోకి వర్షం నీరు చేరడంతో కోతకు అనువు కాని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కల్లాల్లోనే ఉంది. వర్షానికి తడవకుండా రైతులు పరదాలు కప్పి పంటను కాపాడుకునే ప్రయత్నం చేశారు. మారుమూల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గతంలో కురిసిన వర్షాలను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్‌తో పాటు ఎస్పీ సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యల్లో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే సీతక్క సైతం ఒక ప్రకటన ద్వారా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వర్షాలతో పాటు ఈదురు గాలులు వస్తున్న కారణంగా అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సహాయ చర్యల్లో పాల్గొనాలని కలెక్టర్, ఎస్పీలు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో పర్యటించి రహదారులను పరిశీలించారు. వరి కోతల సమయంలో కురుస్తున్న తుఫాన్ కారణంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



వాజేడు: ప్రగళ్లపల్లిలో ధాన్యం తడవకుండా పరదాలు కప్పిన రైతులు

# వరదలతో అప్రమత్తంగా ఉండాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- దొడ్ల జంపన్నవాగు, ఊరట్టం కొండ్రేటి వాగు పరిశీలన

ఏటూరునాగారం/ తాడ్వాయి, డిసెంబర్ 5 : తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున వరదలు వచ్చే ప్రమాదముందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె ఏటూరునాగారం మండలం దొడ్ల సమీపంలోని జంపన్నవాగు, తాడ్వాయి మండలం ఊరట్టం సమీపంలోని కొండ్రేటి వాగులను పరిశీలించారు. జంపన్న వాగుపై వేసిన డై వర్షన్ రోడ్డును పరిశీలించి ప్రస్తుతం వాగులో ఉన్న వరద వివరాలు తెలుసుకున్నారు. వాగు ప్రవాహం, డైవర్షన్ రోడ్డు వివరాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. కొండ్రేటి వాగుపై తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయడంతో వర్షాకాల సమయంలో కొట్టుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండేది. వర్షాల నేపథ్యంలో పరిశీలించిన కలెక్టర్ వాగుపై శాశ్వత కాజ్‌వేను నిర్మించాలని ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. తన నిధుల నుంచి రూ.45లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. శాశ్వత కాజ్‌వే నిర్మాణంతో ప్రతి జాతర సమయంలో ఇబ్బందులు కలుగకుండా రవాణా సౌకర్యం మెరుగు పడే అవకాశం ఉంది. కలెక్టర్ వెంట ఏటూరునాగారం తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీవో కుమార్, ఆర్ఐ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సతీశ్, సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ డీఈ రఘువీర్, ఏఈ ప్రమోద్ ఉన్నారు.



ఏటూరునాగారం : జంపన్నవాగు వద్ద వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న పీవో డాక్టర్ ఉమాదేవి

# ఆరోగ్య మహిళ తో మెరుగైన వైద్యం

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి**

కృష్ణకాలనీ, డిసెంబర్ 5 : ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ప్రభుత్వం మహిళలకు మెరుగైన వైద్యం అందిస్తున్నదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఉమాదేవి వైద్య సేవలందించి ఉచితంగా మందులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా ప్రధాన దవాఖాన, హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అనంతరం ప్రోగ్రాం అధికారి ఉమాదేవి మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కేంద్రం ద్వారా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా 8 విభాగాల్లో 57 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానకు తరలిస్తున్నామని, అక్కడ తగ్గకుంటే ప్రభుత్వమే హైదరాబాద్‌లోని ప్రధాన ఆసుపత్రులకు పంపించి, మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. చలికాలంలో మహిళలు ఎక్కువగా రోగాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి మహిళ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రంలో 41 మంది మహిళలకు వైద్య సేవలందించి, అవసరమైన మందులు ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రోహిణి, ల్యాబ్ అసిస్టెంట్ రాజు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.